శ్రీ శివాష్టకమ్ - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ శివాష్టకమ్ - భావార్థముతో.

01. ప్రభుం ప్రాణనాథం విభుం విశ్వనాథం
జగన్నాథనాథం సదానన్దభాజమ్।
భవద్భవ్య భూతేశ్వరం భూతనాథం
శివం శంకరం శంభుమీశానమీడే॥

కృపాళువు, పరమపావనుడు, దయా మయుడైన ప్రభువు, సర్వుల జీవితాల కధిపతి, అతి శక్తివంతమైన జగత్ ప్రభువు, విష్ణువుకి నాథుడు, ఎల్లప్పుడు ఆనందపారవశ్యంలో ఉండేవాడు.జగత్తులన్నిటికి వెలుగు, తేజస్సు ప్రసాదించు వాడు, జీవకోటికి ప్రభువు భూతలమునకు, సర్వులకు ప్రభువైన నీకు నా ప్రణామములు.

02. గళే రుండమాలం తనౌ సర్పజాలం
మహాకాలకాలం గణేశాదిపాలమ్।
జటాజూట గంగోత్తరంగైర్విశాలం
శివం శంకరం శంభుమీశానమీడే॥

ఓ ప్రభూ! కంఠమునందు కపాల మాలను ధరించినవాడవు, శరీర మంతయు సర్పములు వల వలె చుట్టియున్నవాడవు, అతి భీకరమైన కాలుడను సంహరించిన వాడవు, గణేశునికి ప్రభువు, శిరస్సునుండి గంగ ప్రవహించుటచే జటాజూటము విరబూసినవాడవు, సకల జనులకు ప్రభువైన నీకు నా వందనములు.

03. ముదామాకరం మండనం మండయంతం
మహామండలం భస్మభూషాధరం తమ్।
అనాదిం హ్యపారం మహామోహమారం
శివం శంకరం శంభుమీశానమీడే॥

ఓ దేవా! ఈ జగత్తులో ఆనందాన్ని వ్యాపింపజేసేవాడవు, ఈ విశ్వాన్నే భూషణంగా అలంకరించుకొన్నవాడవు, ఈ విశాల విశ్వమే తానైనవాడవు, భస్మముతో అలంకృతు డైనవాడవు, ఆద్యములేని అపరిమితుడవు, భయంకరము లైన మోహ బంధములను తొలగించువాడవు, అందరికీ ప్రభువైన నీకు నా వందనములు.

04. వ(త)టాధోనివాసం మహాట్టాట్టహాసం
మహాపాపనాశం సదా సుప్రకాశమ్।
గిరీశం గణేశం సురేశం మహేశం
శివం శంకరం శంభుమీశానమీడే॥

ఓ భగవన్! మఱ్ఱిచెట్టుక్రింద నివశించే వాడవు, భీకరమైన నవ్వుకలవాడవు, భయంకరమైన పాపములను నిర్మూలించగలవాడవు, ఎల్లప్పుడు భాసిల్లువాడవు, హిమాలయాలకే అధిపతివి, వివిధ గణములకు, దేవతలకు ప్రభువువు, సమస్త జనులకు విభుడవైన నీకు నా వందనములు.

05. గిరీంద్రాత్మజా సంగృహీతార్థదేహం
గిరౌ సంస్థితం సర్వదాసన్నిగేహమ్।
పరబ్రహ్మబ్రహ్మాది భిర్వంద్యమానం
శివం శంకరం శంభుమీశానమీడే॥

ఓ ప్రభూ! హిమవంతుని పుత్రియైన పార్వతితో సగంశరీరాన్ని పంచుకొన్నవాడవు, కైలాసంలో నివసించేవాడవు, దుఃఖితులందరికి ఆశ్రయమైనవాడవు, దివ్యాత్మవు బ్రహ్మాది దేవతలచే పూజింపబడువాడవు అయిన ఓ జగత్ప్రభూ! నీకు నా వందనములు.

06. కపాలం త్రిశూలం కరాభ్యాం దధానం
పదాంభోజనమ్రాయ కామం దదానమ్।
బలీవర్దయానం సురాణాం ప్రధానం
శివం శంకరం శంభుమీశానమీడే॥

దేవా! చేతులయందు కపాలము, త్రిశూలము పట్టుకొన్నవాడవు, నీ పాదకమలములను ఆశ్రయించువారి కోరికలను దీర్చువాడవు, ఎద్దును వాహనముగా కలిగినవాడవు, అధీశ్వరుడు, ఎన్నో దేవతలకధిపతియైన ఓ జగన్నాథా! నీకు నా వందనములు.

07. శరచ్చంద్రగాత్రం గ(గు)ణానంద పాత్రం
త్రినేత్రం పవిత్రం ధనేశస్య మిత్రమ్।
అపర్ణాకళత్రం (చరిత్రం విచిత్రం)సదా సచ్చరిత్రం
శివం శంకరం శంభుమీశానమీడే॥

ప్రభూ! శివా! శీతాకాలంలోని చంద్రునిలా చల్లని ముఖారవిందము కలవాడవు, గణములకు ఆనందము కలిగించువాడవు, త్రినేత్రములు కలవాడవు, పవిత్రుడవు, కుబేరునికి స్నేహితుడవు, పార్వతీ నాథుడవు, నిత్యమైన గుణములు కలిగినవాడవు, సర్వులకు ప్రభువు అయిన నిన్ను నేను ప్రార్థించు చున్నాను.

08. హరం సర్పహారం చితా భూవిహారం
భవం వేదసారం సదా నిర్వికారమ్।
శ్మశానే వసంతం మనోజం దహన్తం
శివం శంకరం శంభుమీశానమీడే॥

ఓ శంకరా! హరుడవు, సర్పమాలలు ధరించినవాడవు, శ్మశానవాటికలో సంచరించువాడవు, విశ్వమూ నీవే, వేదములలో వర్ణింపబడినవాడవూ నీవే, ఎల్లప్పుడు విరక్తుడైనవాడవు, శ్మశానమున నివసించువాడవు, మా మనస్సుల్లో మొలకెత్తే కోరికలను దహించువాడవు, సమస్త జనులకు ప్రభువు అయిన నిన్ను నేను పూజించుచున్నాను.

09. స్తవం యః ప్రభాతే నరశ్శూలపాణేః
పఠేత్ సర్వదా భర్గభావానురక్తః।
స పుత్రం ధనం ధాన్యమిత్రం కళత్రం
విచిత్రై సమారాధ్య మోక్షం ప్రయాతి॥
(స్వయం యః ప్రభాతే నరశ్శూల పాణే
పఠేత్ స్తోత్రరత్నం త్విహ ప్రాప్యరత్నమ్।
సుపుత్రం సుధాన్యం సుమిత్రం కళత్రం
విచిత్రై స్సమారాధ్య మోక్షం ప్రయాతి॥)

ఎవరైతే ప్రతీ ఉదయమూ ఈ స్తోత్రమును తేజస్సుతో, పవిత్ర భావంతో త్రిశూలధారి అయిన శివుని గూర్చి పఠిస్తారో, వారికి ధర్మ నిరతుడైన కుమారుడు కలిగి, ధనము, మిత్రులు, భార్యతో ఆనందమయమైన జీవితం సంప్రాప్తిస్తుంది.

// ఇతి శ్రీ శివాష్టకమ్ సంపూర్ణమ్ //

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)